క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

హుజూరాబాద్: పట్టణంలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 2023- 24 విద్యా సంవత్సరం 5వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ మంజుల ఆదివారం ప్రకటనలో తెలిపారు. మార్చి 6వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, పాతజిల్లా యూనిట్‌గా విద్యార్థుల ఎంపిక ప్రక్రియ ఉంటుందని, వివరాలకు హెల్ప్ లైన్ నంబర్ 180042545678ను ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య సంప్రదించాలని సూచించారు.

కేశవపట్నం వర్తక వ్యాపార సంఘం కమిటీ

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం వర్తక సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని వ్యాపారులు తెలిపారు. వంకాయగూడెం గ్రామంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో బండారి తిరుపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అధ్యక్షుడిగా గజ్జెల్లి హన్మంతు, ఉపాధ్యక్షుడిగా బొంగోని శ్రీనివాస్, కార్యదర్శిగా అభిలాశ్, కోశాధికారిగా గుర్రం శ్రీనివాస్, సభ్యులుగా నరేందర్, రాజు, ప్రసాద్, సోమేశ్వర్, జహంగిర్, కుమార్, శ్రీనివాస్, మురళి, రమేశ్, సురేశ్, సాగర్, సుధాకర్, రాజశేఖర్ ఎన్నికయ్యారు.

హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడిగా నరేందర్


నరేందర్

హుజూరాబాద్‌రూరల్: హుజూరాబాద్ ప్రెస్‌క్లబ్ మండల అధ్యక్షుడిగా అల్లి నరేందర్, ప్రధాన కార్యదర్శిగా పబ్బ తిరుపతి, ఉపాధ్యక్షులుగా సత్యరాజ్, సమ్మెట సతీశ్, టేకుల సాగర్, సంయుక్త కార్యదర్శిగా కుడికాల సాయి, ఆర్గనైజర్ సెక్రటరీలుగా పిల్లల సతీశ్, ముష్కె శ్రీనివాస్, సహాయ కార్యదర్శులుగా తాటిపాముల దేవేందర్, బొద్దు శ్రీనివాస్, భరత్ రజనీకాంత్, ఈసీ మెంబర్స్‌గా గొస్కుల రాజ్ కుమార్, నాగవెల్లి రాజు, కిరణ్ బాబు, ఫహీమ్, చిర్ర సుదర్శన్, సంపత్, ముజాహిద్ ఖాన్ ఎన్నికయ్యారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో ఆదివారం జిల్లా అధ్యక్షుడు తాడూరి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో ఎన్నుకున్నారు.

నియామకం


నియామకపత్రం అందుకుంటున్న వెంకన్న

గన్నేరువరం: సిద్దిపేట జిల్లాలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జునస్వామి మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రం భవన నిర్మాణ కమిటీ డైరెక్టర్‌గా మండలంలోని ఖాసీంపేట గ్రామానికి చెందిన గంప వెంకన్న నియామకమయ్యారు. ఈ మేరకు సత్రం వ్యవస్థాపకాధ్యక్షుడు ఉప్పు రవీందర్, గౌరవ అధ్యక్షుడు ఆకుల రాజయ్య, మాజీ ఎమ్మెల్సీ, బోర్డు సభ్యురాలు ఆకుల లలిత ఆదివారం నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుటం పురుషోత్తం హాజరయ్యారు. అనంతరం నియమకానికి సహకరించిన, నియమించినవారికి వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

నామినేషన్ దాఖలు


నామినేషన్ దాఖలు చేస్తున్న రాజమౌళి, మిల్లర్లు

జమ్మికుంట: కరీంనగర్‌లో జిల్లా రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు మార్చి 14వ తేదీన జరగనున్నాయి. జిల్లా ప్రధాన కార్యదర్శిగా జమ్మికుంట రైస్ మిల్లర్ జి.రాజమౌళి ఆదివారం నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల నిర్వాహకుడు రిటైర్డ్ తహసీల్దార్ శంకరయ్యకు నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. మార్చి 3వ తేదీన నా మినేషన్ విత్‌డ్రా ఉంటుందని, జమ్మికుంట రైస్ మిల్లర్లు కిషన్, పుల్లూరి శ్రీనివాస్, గంగిశెట్టి శ్రీనివాస్, ఓల్లాల మల్లికార్జున్ జిల్లా కమిటీ సభ్యులుగా నామినేషన్ దాఖలు చేశారని తెలిపారు. జమ్మికుంట, హుజూరాబాద్‌లకు చెందిన రైస్ మిల్లర్లు మద్దతు తెలుపుతూ వెంట తరలిరావడంపై ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



ఆత్మీయ సమ్మేళనం

మానకొండూర్: తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1998-99 పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా చదువుకున్న రోజులనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. సాయంత్రం వరకు అందరూ సంతోషంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ రావుల రమేశ్, తదితరులు హాజరయ్యారు.



ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

గంగాధర: మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1990-91 పదో తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు, ఒకరినొకరు యోగ క్షేమాలను తెలుసుకుంటూ ఉల్లాసంగా.. ఉత్సాహంగా గడిపారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ హాజరై మాట్లాడారు. తాను కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నానని, పూర్వ విద్యార్థులను కలుసుకోవడంతో సంతోషంగా ఉందన్నారు. సమ్మేళనంలో సర్పంచ్ గంగాధర్, హెచ్ఎం తిరుపతిరావు, విశ్రాంత హెచ్ఎం రఘుపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవానికి ఆలయం ముస్తాబు


గన్నేరువరంలో సత్యలక్ష్మీ అమ్మవారి శోభాయాత్రలో భక్తులు


రామడుగు: విద్యుత్ దీపాల వెలుగులో ఆలయం

రామడుగు: మండలంలోని వెదిర గ్రామంలో మార్చి 3న శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం నిర్వహించనున్నామని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. మార్చి 1వ తేదీన హవనం, పూర్ణాహుతి, ద్రావిడ వేద పారాయణం, మార్చి 2వ తేదీన, సహస్ర నామార్చన, సుదర్శ హవనం, పూర్ణాహుతి కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. కల్యాణోత్సవానికి దేవాలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు.

సత్యలక్ష్మీ అమ్మవారి శోభాయాత్ర

గన్నేరువరం: మండల కేంద్రంలోని శ్రీసత్యలక్ష్మీ అమ్మవారి శోభాయాత్ర ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ తృతీయ వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం పల్లకిలో గ్రామ వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ


లింగాపూర్‌లో చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సర్పంచ్, తదితరులు

మానకొండూర్‌రూరల్: మండలంలోని శ్రీనివాస్ నగర్, జగ్గయ్యపల్లి, లింగాపూర్, లక్ష్మీపూర్, ఊటూర్, వెగురుపల్లి, ఈదులగట్టెపల్లి గ్రామాల్లో ఆదివారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించారు. లబ్ధిదారుల ఇళ్ల వెళ్లి కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో సుడాచైర్మన్ జీవీఆర్, జెడ్పీటీసీ శేఖర్, సర్పంచ్‌లు మురళీధర్‌రావు, సుదర్శన్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కార్యకర్తలు అభిలాశ్, శాంగిరి, యాదగిరి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

నల్లగొండ జాతర పోస్టర్ ఆవిష్కరణ

మానకొండూర్: తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీసీతారామ లక్ష్మీనసింహ్మస్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల(జాతర) పోస్టర్‌ను మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆదివారం ఆవిష్కరించారు. ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. జాతర విజయవంతానికి అందరూ కృషి చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరావు, ఈవో వెంకన్న, కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, జగదీశ్వర్, అశోక్‌రెడ్డి, నర్సింగరావు, డైరెక్టర్ తదితరులున్నారు

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో ఆదివారం క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, సర్పంచ్ రంజిత్‌రావు, వింధ్యా వైస్‌చైర్మన్ రమణారెడ్డి, నాయకులు ఉన్నారు.

కేంద్రం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి


గన్నేరువరం: మాట్లాడుతున్న గడ్డం నాగరాజు


శంకరపట్నం: చింతలపల్లిలో వెంకట్‌రెడ్డి

శంకరపట్నం: కేంద్రం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. ప్రతి గ్రామంలో సీసీరోడ్లు నిర్మాణం కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం నయాపైసా విడుదల చేయడం లేదన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. అనంతరం ఆయుష్మాన్ భారత్ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. సమావేశంలో మండల అధ్యక్షుడు అనిల్, జైపాల్, నరేందర్, రాజిరెడ్డి, సురేశ్, శ్రీకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లేశ్, శివారెడ్డి, వెంకట్‌రెడ్డి, సతీష్, తిరుపతి, సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై ప్రచారం కల్పించాలి

చొప్పదండి: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం కల్పించాల్సిన అవసరం ఉందని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య అన్నారు. మండలంలోని గుమ్లాపూర్‌లో నిర్వహించిన ప్రజా గోస బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మాట్లాడారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుతాన్ని గద్దె దించుతామన్నారు. కేంద్రం, రాష్ట్రాల్లో ఒకే పార్టీ అధికారంలో ఉంటే మెరుగైన పథకాలు అందుతాయని, కేంద్ర పథకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మావురం సుదర్శన్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగిరెడ్డి క్రిష్టారెడ్డి, గంకిడి వెంకటరమణారెడ్డి, విలాసాగరం అంజయ్య, అప్పిడి అశోక్‌రెడ్డి, అల్లెపు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం

గన్నేరువరం: బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని చాకలివానిపల్లె శక్తి కేంద్రంలో మండల అధ్యక్షుడు నగునూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మాట్లాడారు. దళితులకు మూడెకరాల భూమి, లక్ష రూపాయల రుణ మాఫీ, నిరుద్యోగ భృతి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడితే రాష్ట్రం సస్యశ్యామలం అవుతోందని తెలిపారు. ప్రజలు ఒకసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బండి తిరుపతి, గడ్డం సమిత్‌రెడ్డి, గంగాధర తిరుపతి, సక్క పరశురాం, మచ్చ మురళీకృష్ణ, జాడిగేపే వినయ్ పాల్గొన్నారు.

బోరు మోటార్ అందజేత


బోరు మోటార్ అందజేస్తున్న సురేందర్‌రెడ్డి

గన్నేరువరం: మండలంలోని ఖాసీంపేట గ్రామం శ్రీ మానసాదేవి ఆలయంలోని బోరుబావికి మహేశ్వర్ ఎంటర్‌ప్రైజెస్ షాపు యాజమాని కరీంనగర్‌కు చెందిన చింతలపల్లి సురేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం బోరుమోటార్ అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవ అధ్యక్షుడు బద్దం నర్సింహారెడ్డి, చైర్మన్ ఏలేటి చంద్రారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు మామిడాల నాగసాయిశర్మ సరేందర్‌రెడ్డిని సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కోశాధికారి ఆడెపు లక్ష్మీనారాయణ, భక్తులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ. 51,116 విరాళం


విరాళం అందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి దంపతులు

చొప్పదండి: పట్టణంలో నిర్మిస్తున్న సాయిబాబా ఆలయానికి పట్టణానికి చెందిన ఇట్టెడి శ్రీనివాస్ రెడ్డి లత దంపతులు, కుటుంబ సభ్యులు ఆదివారం రూ. 51,116 ఆలయ చైర్మన్ గుర్రం హన్మంతరెడ్డికి విరాళంగా అందించారు. మార్చి 6 నుంచి 9 వరకు విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలను నిర్వహించనున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహక ట్రస్టు సభ్యుడు దండె లింగయ్య, దూస రాము, దూస లక్ష్మీనర్సయ్య, కొల్లూరి ఆనందం, కటుకం మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత విధానాలపై పోరాటం చేస్తాం


మాట్లాడుతున్న సంపత్

వీణవంక: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత విధానాలపై పోరాటం చేస్తామని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ ప్రకటించారు. మండల కేంద్రంలో మాట్లాడుతూ... రజకులపై ప్రభుత్వాలు వివక్ష చూపుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.59కోట్లు కేటాయించామని చెప్పడమే తప్పా రజకుల అభివృద్ధి కోసం ఎంత ఖర్చు చేస్తారో చెప్పలేదని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన నాటినుంచి ఇప్పటివరకు రజక సొసైటీ సంఘాలకు చిల్లిగవ్వ విడుదల చేయలేదని పేర్కొన్నారు. మార్చి 10 నుంచి దశల వారీగా మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతామని ప్రకటించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాపాల శంకర్, గూడెపు సమ్మయ్య, భిక్షపతి, కొంరయ్య, సాల్లేటి సమ్మయ్య, బ్యాండ్ సమ్మయ్య, మొండయ్య తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర: గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. గంగాధరతోపాటు చర్లపల్లి, కాచిరెడ్డిపల్లి, వెంకటాయిపల్లి, మధురానగర్ గ్రామాల్లో రూ. 43.80 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మిషన్ భగీరథతో ఇంటింటికి నీటి సరఫరా, మిషన్ కాకతీయతో చెరువులు, కుంటల మరమ్మతు, నూతన గ్రామ పంచాయతీలు, కుల సంఘాలు, రైతువేదికల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జోగులక్ష్మీరాజం, సిరిమల్ల మేఘరాజు, వేముల లావణ్య, మడ్లపల్లి గంగాధర్, ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

టికెట్ కేటాయింపుపై హర్షం

శంకరపట్నం: టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ రజకులకు అసెంబ్లీ టికెట్ కేటాయించడంతో ఆదివారం ఎన్టీఆర్ భవన్‌లో ఆయనను కేశవపట్నం గ్రామానికి చెందిన సంఘం నాయకుడు రాచర్ల సమ్మయ్య కలిసి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఇంటింటికీ పార్టీ కార్యక్రమాలు తీసుకువెళ్లి పూర్వవైభవం తీసుకువస్తామన్నారు. టీటీడీపీ మండల అధ్యక్షుడు ఆరీఫ్, సాబీర్, సముద్రాల సంపత్ తదితరులు ఉన్నారు.

పూర్వ ఆచార్యుల సమావేశం

జమ్మికుంట: పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ స్వర్ణ జయంతి ఉత్సవాల నిర్వహణపై పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ ఆచార్యుల సమావేశం నిర్వహించారు. సరస్వతి శిశుమందిర్ విద్యా పీఠం జిల్లా కార్యదర్శి తేజ రాజమౌళి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పాఠశాల స్థాపించి యాభై ఏళ్లు అవుతున్న సందర్భంగా ఉత్సవాల నిర్వహణ, నూతన క్లాస్‌రూంల నిర్మాణం చేపట్టడంపై చర్చించారు. పాఠశాల సమితి ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, కార్యదర్శి రాజేందర్, ప్రబంధ కారిణి అధ్యక్షుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంఘం కార్యవర్గం

కరీంనగర్‌క్రైం: ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంఘం జిల్లా కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జిల్లా కోర్టు ఆవరణలో జరిగాయి. సంఘ సలహాదారులుగా ఆరెపల్లి మోహన్, కొరివి వేణుగోపాల్, మర్రి వెంకటస్వామిలు ఎంపికయ్యారు. సంఘం అధ్యక్షుడిగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడ్డం లక్ష్మణ్, ఉపాధ్యక్షులుగా దుర్గం మారుతి చామనపల్లి రమేశ్, ప్రధాన కార్యదర్శిగా దాసం శ్రీధర్, సంయుక్త కార్యదర్శులు గా సుంకె దేవకిషన్, బండపల్లి శ్రీకాంత్ ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా లక్కం కిశోర్, బలరాం నాయక్, స్పోర్ట్స్ కార్యదర్శిగా కుమ్మరి నగేశ్, భువనగిరి మహేందర్, కోశాధికారిగా జల్ల రమేశ్, మహిళా ప్రతినిధులుగా పొన్నాల స్వరూప, అంకమల్ల రజితలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా థామస్, రవీందర్, ప్రభాకర్, జూనియర్లుగా భూమయ్య, ఆంజనేయులు, హరికృష్ణ ఎంపికైనట్లు తెలిపారు. కార్యవర్గాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారెడ్డి, మాజీ అధ్యక్షుడు పీవీ రాజ్‌కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజిరెడ్డి అభినందించారు.

ఎమ్మెల్యే పరామర్శ



హుజూరాబాద్: మండలానికి చెందిన బీజేపీ సీనియర్ నేత కేశిరెడ్డి విజేందర్‌రెడ్డి తల్లి ఇటీవల మృతిచెందారు. ఆదివారం ఎమ్మెల్యే ఈటల రాజేందర్ విజేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు.

ఆచంపల్లి మాజీ సర్పంచ్ మృతి


గోవర్ధన్‌రెడ్డి(ఫైల్)

గంగాధర: మండలంలోని ఆచంపల్లి గ్రామ మాజీ సర్పంచ్, సీనియర్ న్యాయవాది ముదుగంటి గోవర్ధన్‌రెడ్డి(73) ఆదివారం కరీంనగర్‌లో మృతి చెందారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా, రాష్ట్ర హౌజింగ్ ఫెడరేషన్ వైస్ చైర్మన్, కరీంనగర్ కామధేను చైర్మన్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా పనిచేశారు. ఆయన మృతిపట్ల కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

ఆర్థికసాయం



గంగాధర: మండలంలోని గట్టుభూత్కూర్ లో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులకు కొత్త జయపాల్‌రెడ్డి మిత్ర మండలి తరుపున సర్పంచ్ కంకణాల విజయేందర్‌రెడ్డి ఆదివారం ఐదువేల చొప్పున అందించారు. వార్డు సభ్యులు, మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను అమలు చేయాలి

విద్యానగర్(కరీంనగర్): రాష్ట్రంలో కార్మిక చట్టాలు అమలయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో నిర్వహించిన తెలంగాణ లేబర్ యూనియన్ నాల్గవ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ లేబర్ యూనియన్ అన్ని వేళల కార్మికులకు అండగా నిలబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కన్నం లక్ష్మణ్, ఇండియా జనశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాస్. ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి ఎల్లయ్య. వైఎస్సార్‌టీపీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు పోలు శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు కారుకూరి శ్రీనివాస్, జటోత్ చక్రవర్తి నాయక్, డేరగుంల అశ్విని, జిలకర బాలస్వామి, కాశిపాక అజయ్, జగజంపుల లలిత తదితరులు పాల్గొన్నారు.